క్లుప్తంగా

అంబులెన్స్‌లో ప్రసవం



కురవి: మండలం మోద్గులగూడెం గ్రామానికి చెందిన వడ్లకొండ రుక్మిణి అనే గర్భిణికి తెల్లవారుజామున పురిటినొప్పులతో బాధపడుతున్నట్లు 108కి సమాచారం అందించారు. వాహనంలో మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో రుక్మిణి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. పైలెట్ ఎస్‌కె రఫీ, ఈఎంటీ దాసరి వెంకన్న పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు



మరిపెడ రూరల్: క్రీడలతో ప్రతిభను చాటుకోవచ్చని తానంచర్ల క్రికెట్ క్రీడోత్సవాల ఆర్గనైజన్ దిగజర్ల ముకేష్ అన్నారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని మండలంలోని తానంచర్ల గ్రామంలో యువకులకు శుక్రవారం, శనివారం రెండు రోజులుపాటు క్రికెట్ పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఇందుకు సహకరించిన దాత క్లాస్ వన్ కాంట్రాక్టర్ రామడుగు అచ్చుత్‌రావు, కార్తీక్‌రెడ్డి, సాయి ప్రసాద్‌లకు క్రీడాకారులు, నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా పోరాటాలకు తీరనిలోటు

నెహ్రూసెంటర్: పౌరహక్కుల నాయకుడు ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమానికి తీరనిలోటని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మండల వెంకన్న, డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని భట్టు అంజయ్య స్మారక భవనం న్యూడెమోక్రసీ కార్యాలయంలో సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సామ పాపయ్య, లక్ష్మయ్య, పర్వత కోటేష్, ఎండి జబ్బార్, యాకయ్య, గుండెల కృష్ణ పాల్గొన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా పోరాటాలకు తీరనిలోటని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న, సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సాయిబాబా మృతికి సంతాపం తెలిపారు.

కారు, బైక్ ఢీ.. ఇద్దరి తీవ్ర గాయాలు

దంతాలపల్లి: కారు, బైక్ ఢీ కొన్న సంఘటనలో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. కుమ్మరికుంట్ల గ్రామానికి రాచకొండ జశ్వంత్ తన మేనత్త కుమారుడు ఓరుగంటి అజయ్‌తో కలిసి బైక్‌పై వెళ్తున్నాడు. సూర్యాపేట నుంచి దంతాలపల్లి వైపుగా వచ్చే కారు వీరి బైక్‌ను ఢీ కొట్టింది. జశ్వంత్, అజయ్ ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు తొర్రూరు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ తీసుకెళ్లారు.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



మహబూబాబాద్ అర్బన్: కాకతీయ యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు సంబంధించిన పెండింగ్ ట్యూషన్ ఫీజు, రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని జిల్లా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం అసోసియేట్ జిల్లా నాయకులు ఆదివారం ప్రభుత్వ సీఎం ప్రజా వ్యవహారాల సలహాదారుల వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు ఉపేందర్, డోలి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


జ్యూస్ ప్యాకెట్ల పంపిణీ

కురవి: మండల కేంద్రం శివారు లింగ్యా తండా గ్రామంలో ఎన్‌జీఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో వికాస యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బిస్కెట్, జ్యూస్ ప్యాకెట్లను కురవి ఎస్సై గండ్రాతి సతీష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రఘునాయక్, యుగంధర్, వెంకన్న, బాలాజీ పాల్గొన్నారు.

సన్మానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని హన్మంతుడిగడ్డ బ్లెస్డ్ చర్చిలో పాస్టర్ల దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం రెవరెండ్ ఫాదర్ డాక్టర్ ఏ.ప్రేమానందం దంపతులను చర్చి సంఘ పెద్దలు, విశ్వాసులు ఘనంగా సన్మానించి మెమోంటో అందజేశారు.

ఘనంగా విజయదశమి



గూడూరు: దహనమవుతున్న రావణాసురుడి ప్రతిమ



కేసముద్రంస్టేషన్‌లో రావణాసుర వధ..



గూడూరు: రావణాసుర వధ కార్యక్రమానికి హాజరైన ప్రజలు

జిల్లా వ్యాప్తంగా శనివారం దసరా వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. జమ్మి చెట్లకు పూజలు చేశారు. అనంతరం రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో పోలీసులు ఆయుధపూజ చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న అర్చకులు



మరిపెడ: జమ్మిపూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్



డోర్నకల్: ఆయుధపూజలో పాల్గొన్న సీఐ, ఎస్సై



గార్ల: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ..



కురవి: షమీ పూజ చేస్తున్న అర్చకులు



కొత్తగూడ: గుంజేడు గ్రామంలో దసరా వేడుకలు



బయ్యారం: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ..

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన పూజలు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని మాధవాపురం గ్రామంలో గొల్ల కురుమల కులదైవం కొమురవెల్లి మల్లన్నస్వామి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన పూజలు ఆదివారం ఘనంగ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ముఖ్య అతిథిగా హాజరై పూజలో పాల్గొని కొమురవెల్లి మల్లన్న అనుగ్రహం అందరికి కలగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా నూతనంగా నిర్మాణం జరుగుతున్న స్వయంభూ గంగమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. కార్యక్రమంలో మద్ది వెంకటరెడ్డి, ఇస్లావత్ లచ్చిరాం, రాసాల లింగన్న, చిలుకల రామన్న, పాలగాని వీరన్న, ముత్యాల వెంకన్న, బంటు సురేష్, బొబ్బ వెంకటరెడ్డి, ఇస్లావత్ వెంకన్న, నూకల రవి, రాసాల నగేష్, నూకల గంగులు పాల్గొన్నారు.

నూకల నరేశ్‌రెడ్డికి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ రూరల్: మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేశ్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారుడు వేంనరేందర్‌రెడ్డి ఆదివారం నరేష్ రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారులు నూకల అనిరుత్‌రెడ్డి, అభినవ్‌రెడ్డిలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశాడు. ఆయన వెంట ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్, జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, పెండ్లి రఘువీరారెడ్డి, పానుగోలు రాంలాల్, గంధసిరి అంబరీష, కాలం రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోతు నెహ్రూనాయక్ నరేష్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గొట్టి శ్రీనివాస్, లత దంపతులు కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు కేసముద్రంస్టేషన్ గీతాంజలి హైస్కూల్‌కి చెందిన 2000–01 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.40వేల ఆర్థికసాయాన్ని ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వోలం సందీప్, నరేష్‌గౌడ్, సురేష్, మమత, సుజాత, రజియా, క్రాంతి పాల్గొన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ వాలీబాల్ కోచ్ సట్ల భిక్షపతి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ మేరకు స్పందించిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ రూ.5వేల ఆర్థికసాయాన్ని శనివారం భిక్షపతికి అందజేశాడు.

బడుగు బలహీన వర్గాల నేత ఉదయ్ చందర్



నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, తదితరులు

మహబూబాబాద్ రూరల్: బడుగు బలహీన వర్గాల నేత చుక్కల ఉదయ్ చందర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ దశదిన కర్మ సందర్భంగా మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ రియాజ్ ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో తనతో కలిసి నడిచిన ఉదయ్ చందర్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, అంబటి వీరభద్రం, నున్న రమణ, మోహన్ రావు, రమేష్, వేణు, శ్రీనివాస్, డోలి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సీపీఎం, సీపీఐ నేతలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గూడూరు: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



దంతాలపల్లి: 2001-02 బ్యాచ్ విద్యార్థులు

గూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో ఆదివారం 1995–96 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. నాటి గురువులను సన్మానించారు.

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గల లాల్ బహదూర్ స్కూల్‌కి చెందిన 1998–2004 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. అనంతరం కరస్పాండెంట్ జోగు డాంగయ, హెచ్‌ఎం భాస్కర్‌లతోపాటు, ఉపాధ్యాయులను సన్మానించారు.

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 2001–2002లో చదివిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం నాటి గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీదేవి, పూర్వ ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి, భాస్కరాచారి, ముత్తయ్య, బుచ్చయ్య, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



భువికి దిగిన ఆకాశం

ఆకాశంలో వెండిలా మెరిసి పోతున్న మేఘాలు ఆదివారం మధ్యాహ్నం ఆవిష్కృతమైంది. అందమైన మేఘాలు నీటిలో ప్రతిబింబించి భువికి దిగిన ఆకాశం అన్నట్లు అద్భుత దృశ్యం 'సాక్షి' కెమెరాకు చిక్కింది.

\- కొత్తగూడ

భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి నిమజ్జనం



మహబూబాబాద్ రూరల్: ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్



గార్ల: దుర్గాదేవిని ఊరేగిస్తున్న భవానీమాతలు



దంతాలపల్లి: ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్



కేసముద్రం: దుర్గామాతను తీసుకెళ్తున్న భక్తులు



చిన్నగూడూరు: అమ్మవారి ఊరేగింపు



డోర్నకల్‌లో..



బయ్యారం: మల్లికార్జుననగర్‌లో..



కురవిలో..

మహబూబాబాద్ రూరల్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకల ముగింపును పురస్కరించుకుని పట్టణంలో ఆదివారం రాత్రి జగన్మాత దుర్గాదేవి అమ్మవార్ల ఊరేగింపు, నిమజ్జనం కనులపండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే మురళీనాయక్ హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు.

చిన్నగూడూరు: విజయదశమి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలందుకున్న దుర్గామాత నిమజ్జనోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.

బయ్యారం: మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిదిరోజుల పాటు పూజలు నిర్వహించిన దుర్గామాత విగ్రహాలను ఆదివారం ఊరేగింపు అనంతరం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు.

గార్ల: దుర్గాదేవీ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంపై గార్ల పురవీధుల్లో ఊరేగించి, స్థానిక పాకాల ఏటిలో నిమజ్జనం చేశారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలోని దుర్గామాత పూజా కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్‌తో పాటు పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు.

కురవి: మండల కేంద్రంలోని వివిధ సెంటర్లలో శ్రీ దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని ఆయా మండపాల నిర్వాహకులు మేళతాళాలు, డప్పుచప్పుళ్ల నడుమ ఆదివారం నిమజ్జనోత్సవం నిర్వహించారు.

కేసముద్రం: కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాలతో పాటు, ఆయా గ్రామాల్లో దేవీశరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలతో ఆదివారం సాయంత్రం శోభాయాత్ర నిర్వహించారు.

విజయానికి చిహ్నమే విజయదశమి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్, పక్కన హుస్సేన్‌నాయక్

గూడూరు: గూడూరు రాంలీలా మైదానంలో శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి భీమా నాయక్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రావణాసురవధ వేడుకలకు పది వేలకు పైగా ప్రజలు హాజరై తిలకించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మురళీనాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడారు. చెడుపై మంచికి చిహ్నంగా జరుపుకునే విజయదశమి (దసరా) వేడుకలు విజయానికి ప్రతీక అన్నారు. ప్రతీ ఒక్కరు మంచి మనసుతో చేసే పని విజయాన్ని చేకూరుస్తుందన్నారు. విజయాలను చేకూర్చే విజయదశమి అందరికీ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని వారు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం



నూతన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సతీష్, నాయకులు

దంతాలపల్లి: ఇటీవల ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని దాట్ల గ్రామంలో ఐదు గురికి ఉపాధ్యాయులు కొలువులు సాధించారు. నూతనంగా ఉపాధ్యాయ కొలువులు సాధించిన బోర మమత, భూతం శేఖర్, వీరబోయిన గణిత, తుమ్మ అలేఖ్య, మిడతపల్లి మమతలను మాజీ ఎంపీటీసీ సభ్యులు శాలువా కప్పి ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గుండాల ఐలయ్య, ఉపాధ్యక్షుడు వీరన్న, ప్రధాన కార్యదర్శి స్వర్గం సతీష్, సీనియర్ నాయకులు మద్రు శ్రీను, మిట్ట గడుపుల వెంకన్న, పాడిశెట్టి వెంకటనారాయణ, సతీష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.